http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 10 ఆగస్టు 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


# రేవంత్ కొత్త రాజకీయం

శత్రువును ఓడించడం అంటే చంపడం కాదు.. గెలవడం..

చాలామందికి ఇది అర్థం కాదు గాని..

" కెసిఆర్ ను చర్లపల్లి జైలుకు పంపించడం ఎందుకు.. ఆయనకు ఫామ్ హౌస్‌లో ఉండడమే పెద్ద శిక్ష

నన్ను ఓ చిన్న స్థాయి లీడర్ అని అనుకున్నాడు.





హైదరాబాద్

జల్సా సినిమాలో డైలాగ్ ఉంటుంది గుర్తుందా.. శత్రువును ఓడించడం అంటే చంపడం కాదు.. గెలవడం.. చాలామందికి ఇది అర్థం కాదు గాని.. దీనిని అర్థమయ్యేలా నిరూపించి చూపిస్తున్నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్. " కెసిఆర్ ను చర్లపల్లి జైలుకు పంపించడం ఎందుకు.. ఆయనకు ఫామ్ హౌస్ లో ఉండడమే పెద్ద శిక్ష. నన్ను ఓ చిన్న స్థాయి లీడర్ అని అనుకున్నాడు. తొక్కి తొక్కి అధపాతాళానికి పంపించానని అనుకున్నాడు. చివరికి నా చేతిలోనే ఆయన ఓడిపోయాడు. ఇంతకు మించిన శిక్ష ఇంకేం ఉంటుందని" రేవంత్ ఇటీవల వ్యాఖ్యానించడం విశేషం. తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల ద్వారా కేసిఆర్ ను జైలుకు పంపించే ఉద్దేశం లేదని తెలుస్తోంది. అలాంటి ఉద్దేశం లేని పక్షంలో కమిషన్లను ఎందుకు ఏర్పాటు చేశారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.గొర్రెల పథకం, కాళేశ్వరం, గత ప్రభుత్వం చేపట్టిన వివిధ పనులపై రేవంత్ కమిషన్లను ఏర్పాటు చేశారు. విచారణ అధికారులు ఇప్పటికే కాళేశ్వరం, గొర్రెల కుంభకోణం లో తుది నివేదికలు ఇచ్చారు. ఇందులో అప్పటి పశు సంవర్ధక శాఖ మంత్రి ఓ ఎస్ డి గా పనిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాళేశ్వరం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన మురళీధర్, హరి రామ్ నాయక్ ఏసీబీ అదుపులో ఉన్నారు.. ఇంకా ఈ కేసులో మరిన్ని తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని సాక్షాత్తు గులాబీ అధిపతి అన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇంత మందిని అరెస్టు చేస్తున్నప్పటికీ కెసిఆర్ జోలికి తెలంగాణ ముఖ్యమంత్రి వెళ్లకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. "ప్రత్యర్థి కుంగి కృశించి.. నన్ను వదిలేయ్.. ఈ ఓటమిని నేను - మిగతా3లో





## ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్

- దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్దీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్
- ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం
- రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం

# బీజేపీ-బీఆర్ఎస్ రెండు ఒకటే



- 'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది
- ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తా
- ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుంది
- అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు
- "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది


హైదరాబాద్

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. "కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. - మిగతా3లో



## ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం

- తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు
- ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదు
- రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారు
- ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



## భారత రక్షణ రంగ ఉత్పత్తులు@ రూ.1.51 లక్షల కోట్లు

- గతేడాదితో పోలిస్తే 18శాతం వృద్ధి కనిపించగా.. ఐదేళ్లలోనే 90శాతం వృద్ధి నమోదైంది
- 2019-20లో రూ.79వేల కోట్లు విలువైన ఉత్పత్తులు నమోదు కాగా ఇప్పుడది 90శాతం పెరిగింది"



## తెలంగాణలో రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఎన్టీపీసీ సిద్ధం

హైదరాబాద్

తెలంగాణలో రూ.80వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించింది. సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖత తెలిపింది.

## విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదు?

- మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష.. మా దోపిడీకి మీరు రక్ష
- ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు.?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది
- కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు
- ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా?



# భారత స్వయంసమృద్ధిలో యోగా కీలక పాత్ర



**ముంబై :** స్వామి రాందేవ్ దార్శనికత లక్షలాది మందికి యోగాను అందించింది. రైతులకు సాధికారత కల్పించింది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించింది. స్వావలంబనను పెంచింది. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, సాంస్కృతికంగా గొప్ప , ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా తీర్చిదిద్దింది. బాబా రామ్‌దేవ్ ప్రతి ఇంటికి యోగాను తీసుకువచ్చారని, కంపెనీ ద్వారా రైతులకు సాధికారత కల్పించారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించారని పతంజలి ఆయుర్వేదం పేర్కొంది. భారతదేశాన్ని సాంస్కృతికంగా సంపన్నం చేయడంలో ఆయన సహకారం గణనీయంగా ఉందియోగా గురువుగా ప్రసిద్ధి చెందిన స్వామి రామ్‌దేవ్ భారతదేశాన్ని ఆరోగ్యంగా, స్వావలంబనగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన దార్శనికతను అందించారని పతంజలి సంస్థ తెలిపింది. బాబా రామ్‌దేవ్ నాయకత్వంలో, పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారతదేశ ప్రాచీన సంప్రదాయాలను ఆధునిక అవసరాలతో అనుసంధానించింది. వాటికి కొత్త దిశను ఇచ్చిందని పతంజలి తెలిపిది. ఆరోగ్యకరమైన శరీరం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థ ఏ దేశ పురోగతికైనా పునాది అని స్వామి రామ్‌దేవ్ విశ్వసిస్తున్నారు."స్వామి రాందేవ్ , ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, దేశం ఆరోగ్యం, స్వావలంబనలో ఒక విప్లవాన్ని చూస్తోంది" అని పతంజలి ఆయుర్వేద పేర్కొంది. ఈ సంస్థ యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లింది, లక్షలాది మంది క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా వారి శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా చేసింది. ఒత్తిడి, మధుమేహం , గుండె జబ్బులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడే కపాల్‌భతి , అనులోమ-విలోమ వంటి ప్రాణాయామం, ఆసనాలను స్వామి రాందేవ్ ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదనంగా, మూలికా మందులు, సౌందర్య సాధనాలు ,ఆహార పదార్థాలతో సహా పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ప్రజలకు సహజ , శీయ ప్రత్యామ్నాయాలను అందిస్తున్నాయి.""స్వామి రామ్‌దేవ్ స్వప్నం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి పతంజలి 'ఫామ్ టు ఫార్మసీ' నమూనాను స్వీకరించింది. దీని కింద ఔషధ మూలికలను రైతుల నుండి నేరుగా సేకరిస్తారు. ఇది రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించింది. పతంజలి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకుకూడా మద్దతు ఇచ్చింది, చిన్న వ్యాపారాలు పెద్ద మార్కెట్లను పొందే అవకాశాన్ని కల్పించింది." స్వామి రామ్‌దేవ్ దార్శనికత భారతదేశాన్ని ఆయుర్వేదంలో ప్రపంచ నాయకుడిగా మార్చడం కూడా. పతంజలి తన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో అందుబాటులో ఉంచడానికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆచార్య బాలకృష్ణ 330 కి పైగా పరిశోధనా పత్రాలు, 200 కి పైగా పుస్తకాలు ఆయుర్వేదానికి శాస్త్రీయ పునాదిని అందించాయి" అని పతంజలి ప్రకటించింది. "స్వామి రామ్‌దేవ్ సామాజిక వ్యవస్థాపకత , గ్రామీణాభివృద్ధి చొరవలు ఆయనను లక్షలాది మందికి ప్రియమైన వ్యక్తిగా చేశాయి. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, స్వావలంబన , సాంస్కృతికంగా సంపన్న దేశంగా మార్చడంలో స్వామి రామ్‌దేవ్ సహకారం గణనీయమైనది. ఆయన ప్రయత్నాలు ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు , సహజ నివారణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ గుర్తింపును కూడా బలోపేతం చేశాయి" అని పతంజలి పేర్కొంది.

# విమానాలు ఎందుకు రద్దవుతున్నాయి




**న్యూయార్క్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలను విధించే పనిలో ఉండగా.. మరోవైపు ఆ దేశంలో ప్రయాణ సాధనాల్లో అంతరాలు ఏర్పడుతున్నాయి. తాజాగా అమెరికా లోని కొన్ని విమాన సర్వీసులు ఆలస్యంగా సాగగా.. మరికొన్ని విమానాలు పూర్తిగా రద్దయ్యాయి. ప్రపంచంలోని పని దేశాలతో సంబంధాలు ఉన్న అమెరికాలో ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం వల్ల చాలా దేశాలకు సమస్యలు ఏర్పడ్డాయి. ఎందుకంటే ఈ విమాన సర్వీసుల ద్వారా కేవలం ప్యాసింజర్స్ మాత్రమే కాకుండా కొన్ని వస్తువుల రవాణా కూడా నిలిచిపోయింది. 800 విమానాలు రద్దు అయినట్లు తెలుస్తోంది. హ్యూస్టన్ లోని టెర్మినల్ మొత్తం ప్రయాణికులతో నిండిపోయిం ది. ట్రాక్ లపై ఎక్కడికక్కడే విమానాలు నిలిచిపోయాయి. అయితే విమానాలు రద్దు కావడానికి సాంకేతిక సమస్యలే కారణమని యునైటెడ్ ఎయిర్లైన్స్ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు జరిగిన సాంకేతిక సమస్యలను పరిష్కరించే పనిలో ఉన్నట్లు ఆ సంస్థ అధికారికంగా తెలిపింది.విమానాలు రద్దు కావడంతో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేటర్ కూడా స్పందించింది. విమానాల రద్దుకు సాంకేతిక సమస్య అని యునైటెడ్ సంస్థ పేర్కొన్నట్లు.. ఎఫ్ ఏ ఏ పేర్కొంది. అయితే ఒక్కచోట ఈ సమస్య ఉండడంతో దేశవ్యాప్తంగా విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఆదేశించామని తెలిపింది. మొత్తంగా 826 విమాన సర్వీసుల్లో అంతరాయం కలగగా.. 23 విమానాలు పూర్తిగా రద్దు అయినట్లు అమెరికా మీడియా పేర్కొంది. విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ విమానాలు తిరిగి కొనసాగించడానికి సమయం పడుతుందని తెలపడంతో ప్రయాణికులు టెర్మినల్స్ లో నిరీక్షిస్తున్నారు.అయితే చికాగోలోని ఎయిర్లైన్స్ విమాన సంస్థలు ఒక ప్రకటనలు విడుదల చేశాయి. ప్రయాణికుల సౌకర్యార్థం కోసమే విమానాలను రద్దు చేశామని చెప్పారు. సాంకేతిక సమస్యల వల్ల 35% విమానాలు ఆలస్యంగా నడుస్తాయని.. ఆరు శాతం విమానాలు పూర్తిగా రద్దు చేశామని తెలిపారు. ప్రయాణికుల భద్రతా కోసమే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని వారు పేర్కొన్నారు. మరో ఎయిర్లైన్స్ సంస్థ స్పందిస్తూ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు చెబుతూనే.. మంచి కోసమే విమానాల సర్వీసులు రద్దు చేశామని తెలిపింది. కవైపు భారత్, అమెరికాల మధ్య సుంకాల విషయంలో చర్యలు కొనసాగుతున్న వేళ ఒక్కసారిగా ఇలా విమానాలు రద్దు కావడంపై ప్రయాణికులతో పాటు అమెరికాలో ఉండే భారతీయులు ఆందోళన చెందుతున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ చేసుకుంటున్న తరుణంలో ఇప్పటివరకు భారత్ పై ఉన్న 25% నుంచి 50% వరకు సుంకాలు పెంచినట్లు ట్రంపు తెలిపారు. అయితే ఇదే సమయంలో విమాన సర్వీసులు రద్దు కావడంపై తీవ్ర చర్చ సాగుతోంది.


# పాక్‌కు చెందిన 5 యుద్ధ విమానాలు కూల్చేశాం

## ఆపరేషన్ సిందూర్‌పై ఐఏఎఫ్ చీఫ్



**బెంగళూరు:** పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు భారత్ గట్టి దెబ్బకొట్టింది. మన సైన్యం జరిపిన మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ ఆపరేషన్‌పై తాజాగా వాయు సేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. 'సిందూర్ సమయంలో పాక్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను మన సైన్యం కూల్చేసినట్లు తెలిపారు. దాయాది వాయుసేన సామర్థ్యానికి జరిగిన నష్టంపై భారత్ ప్రకటన చేయడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధిం చిన వివరాలను పంచుకున్నారు. "పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం. అది చాలా హై-టెక్ యుద్ధం. కేవలం 80-90 గంటల్లోనే మా లక్ష్యాల్లో చాలావరకు సాధించాం. యుద్ధం ఇలాగే కొనసాగితే.. భారీ మూల్యం తప్పదని వారికి (పాక్) అర్థమైంది. అందుకే కాళ్ల బేరానికి వచ్చారు. చర్చలు జరుపుదామని సందేశమిచ్చారు. మేం దానికి అంగీకరించాం" అని ఏపీ సింగ్ తెలిపారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన కనీసం ఐదు యుద్ధ విమానాలను కూల్చేశాం. మరో పెద్ద విమానాన్ని కూడా ధ్వంసం చేశాం. మన సైన్యం దాడి చేసిన పాక్ ప్రధాన ఎయిర్‌ఫీల్డ్‌లలో షహబాజ్ జకోబాబాద్ స్థావరం ఒకటి. అక్కడ ఎఫ్-16 హ్యాంగర్ ఉంది. మన సైన్యం దాడితో అది సగానికి పైగా దెబ్బతింది. అక్కడ కొన్ని యుద్ధ విమానాలు ఉన్నాయని, అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని మేం అంచనాకు వచ్చాం. ఆపరేషన్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ, ఎస్-400 క్షిపణి వ్యవస్థ సమర్థంగా పనిచేశాయి" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు.

## రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ.. మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

**ఏడాది చివరిలో భారత్‌కు పుతిన్**

పుతిన్ ఈ ఏడాది చివరిలో భారత్‌ను సందర్శించనున్నారు. ప్రస్తుతం ఆయన పర్యటన తేదీలను ఖరారు చేస్తున్నట్లు మాస్కో పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ గురువారం వెల్లడించారు. రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయ్‌గుతో సమావేశమైన ధోవల్ త్వరలో జరగనున్న పుతిన్ భారత పర్యటనపై భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తిగా, ఆనందంగా ఉందని చెప్పారు.

## ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్




**ఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను ఈసీ తొలగించింది. రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం చేసింది. ఏపీకి చెందిన ఐదు పార్టీలు, తెలంగాణలో 13 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు వేసింది. కాగా, నిబంధనల ప్రకారం.. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో ఈసీ షాక్ ఇచ్చింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పేరుకు మాత్రమే పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి ఎలాంటి కార్యాలయాలు లేవంటూ ఈసీ పేర్కొంది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అవ్వగా.. తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 2,520కి తగ్గిపోయింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతుండగా.. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పారదర్శకత పెంచడం.. అవినీతి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం.. దీనిలో భాగంగా నిబంధనలు పాటించని పార్టీలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

## భారత రక్షణ రంగ ఉత్పత్తులు @ రూ.1.51 లక్షల కోట్లు



**ఇంటర్నెట్ డెస్క్:** దేశీయంగా రక్షణ ఉత్పత్తులు ఇటీవల గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తుల విలువ రూ.1,50,590 కోట్లకు చేరిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే 18శాతం వృద్ధి కనిపించగా.. ఐదేళ్లలోనే 90శాతం వృద్ధి నమోదైందని చెప్పారు. "2024-25 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5లక్షల కోట్లకు చేరుకొని ఆల్‌టైమ్ రికార్డు సాధించింది. గతేడాది 1.27లక్షల కోట్లుగా ఉండగా.. ప్రస్తుతం 18శాతం వృద్ధి నమోదు చేసుకుంది. 2019-20లో రూ.79వేల కోట్లు విలువైన ఉత్పత్తులు నమోదు కాగా ఇప్పుడది 90శాతం పెరిగింది" అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. డీఆర్‌డీవో, రక్షణ రంగ విభాగాలు సహా అన్ని భాగస్వామ్యపక్షాల సమష్టి కృషి ఫలితంగా ఈ ఘనత సాధ్యమైందన్నారు.

మొత్తం ఉత్పత్తుల్లో డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ (డీపీఎస్‌యూ)తో పాటు ఇతర పీఎస్‌యూలు 77శాతం తయారు చేయగా, మరో 33శాతంలో ప్రైవేటు రంగం పాత్ర ఉందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. రక్షణ పరికరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని మన దేశం తగ్గించుకొని, ఆత్మనిర్భరత సాధిస్తుందనడానికి ఇదో నిదర్శనమన్నారు. దేశ అవసరాలను తీర్చడమే కాకుండా, రక్షణ ఉత్పత్తుల ఎగుమతి సామర్థ్యం కూడా భారీగా పెరిగిందన్నారు.

## బిహార్ ఓటమి ఊహించే ఈసీపై రాహుల్ విమర్శలు: కేంద్రమంత్రి




**సాంబ (జమ్మూకశ్మీర్):** త్వరలో జరగబోయే బిహార్ ఎన్నికల్లో ఓటమిని ముందుగానే ఊహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ విమర్శించారు. ఈసీ, భాజపా కుమ్మక్కయ్యాయంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరికైనా అన్యాయం జరిగిందని భావిస్తే వారు సుప్రీం కోర్టును ఆశ్రయించొచ్చని సూచించారు. ఈసీ అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్‌లో ప్రమాణం చేశానని రాహుల్ గాంధీ తప్పించుకుంటున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు. అప్పట్లో ఈసీని కొనియాడారని, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు తగ్గడంతో ఈసీని తప్పుబడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజం లేదని, ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేస్తోందన్నారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఊహించి ముందుగానే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాక్‌లో తలదాచుకున్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే 'ఆపరేషన్ సిందూర్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆపరేషన్ కొనసాగుతుందన్నారు. కాల్పుల విరమణ, టారిఫ్‌ల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల గురించి మాట్లాడుతూ.. 144 కోట్ల పౌరుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని ఇప్పటికే ప్రధాని మోదీ స్పష్టంచేశారన్న అంశాన్ని ప్రతాప్ రావ్ జాదవ్ గుర్తుచేశారు.

## విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను
# కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదు?



**కరీంనగర్ :** అందుకే అవినీతికి పాల్పడ్డారని తెలినా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడం లేదు. విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?పెద్ద ఎత్తున వాటా ముట్టినందునే దీనిపై కాంగ్రెస్ నోరు మెదపడం లేదా,ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు.జడ్జీలను, సీఎం, కేంద్ర అధికారులను పిలిచి విచారించే స్థాయి సిట్ కు లేదు సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి. కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు, ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా? ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నేను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధందమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి.కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదుఎస్ఐబీని నీచమైన పనులకు వాడుకున్న దుర్మార్గులా మాకు చెప్పేది?బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలికవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి.ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి.రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తెలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా. అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?' అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే..రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. మీ అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలి. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం. కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు.

# బీజేపీ-బీఆర్ఎస్ రెండు ఒకటే



-మొదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

**'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'**

బీజేపీ-కాంగ్రెస్ రెండు ఒకటేనని, అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన సాగుతుందన్న కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. అసలు బీజేపీ-బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఒక బీసీ నుంచి, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నుంచి కిషన్‌రెడ్డి లాక్కున్నారన్నారు. ఇక జూబ్లీహిల్స్‌శాసనసభ ఉప ఎన్నికలో భాగంగా తమ అభ్యర్థి గురించి ఇంకా సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కేసీఆర్ బ్రేక్ చేశారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**అదే మా తపన**

లోకల్ బాడీ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ మంచి సమన్వయంతో ఉందన్నారు మహేస్ గౌడ్. రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలనేది తమ తపన అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జనహిత పాదయాత్ర తనదని,కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా ఆ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది కాదన్నారు. తమ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆమోదించాకే ఆ పాదయాత్రను ప్రారంభించామన్నారు

**క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు**

డూ ఆర్ డై నినాదంతో గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ చరిత్రను తుడిచేయాలని భాజపా చూస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందన్నారు. రాజ్యాంగ సంస్థలతో ప్రతిపక్షాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది. ప్రశ్నిస్తే దేశద్రోహులని ముద్ర వేస్తున్నారు. క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ కోసం పనిచేస్తోంది. భాజపా.. కులాలు, మతాల పేరిట భవిష్యత్తు లేకుండా చేస్తోంది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్క భాజపా, ఆర్ఎస్ఎస్ నాయకుడు లేడు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# మేడారానికి రైలు దిశగా అడుగులు



**వరంగల్ :** మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది.ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

## ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం




**హైదరాబాద్:** రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.

**తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు**

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్ నగరానికి ఏమైంది



**హైదరాబాద్ :** ఎంత మంది పాలకులు మారినా ఏమున్నది గర్వకారణం.. ఒక్క భారీ వర్షానికే హైదరాబాద్ మునుగుతున్నది నిజం అని హైదరాబాదీలంతా నెత్తినోరు కొట్టుకుంటున్న పరిస్థితి. విశ్వనగరం అంటూ నాలాలు మూసేసి.. చెరువులను కబ్జా చేసి.. ఎక్కడికక్కడ నీటి ప్రవాహాలకు అడ్డంగా నిర్మాణాలు ఇల్లు కట్టడంతో చిన్న వానకే హైదరాబాద్ మునుగుతోంది. భారీ వర్షాలకు ఇక హైదరాబాద్ అంతా జలమయం అవుతోంది.హైదరాబాద్ నగరాన్ని మరోసారి భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నగరవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతోంది. ముఖ్యంగా మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అధికారులు హై అలెర్ట్ జారీ చేశారు.వరుసగా కురుస్తున్న వర్షాలతో హిమాయత్‌సాగర్ జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. జలాశయం పూర్తిగా నిండటంతో అధికారులు గేట్లు ఎప్పుడైనా తీయొచ్చని హెచ్చరికలు జారీ చేశారు. దీనివల్ల మూసీ నదిలోకి నీటి ప్రవాహం మరింతగా పెరగనుంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మూసీ పరివాహక ప్రాంతమైన చంద్రాయణగుట్ట, ఎగ్జిబిషన్ గ్రౌండ్, అంబర్‌పేట, మలక్‌పేట, ముసరాంబాగ్, చాదర్ ఘాట్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలన్న విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 040-21111111 ను సంప్రదించవచ్చని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నంబరుకు ఫోన్ చేస్తే వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకొని తక్షణ సహాయం అందిస్తాయి.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

ముంపు ప్రాంతాల్లో ఉండే వారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. విద్యుత్ సరఫరా పరికరాల నుండి దూరంగా ఉండాలి. ప్రభుత్వ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదు. అవసరమైతే ఎలాంటి సంకోచం లేకుండా హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలిహైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీ జాగ్రత్తే మీ రక్షణ. సహాయానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.

## రేవంత్ కొత్త రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

తట్టుకోలేను. ఈ జాలిని నేను భరించలేను.. అనేతీరుగా కెసిఆర్ విషయంలో రేవంత్ వ్యవహరిస్తున్నారని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.రేవంత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. అంతకుముందు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కెసిఆర్ టార్గెట్ చేసి వేధించారు. ఇబ్బంది పెట్టారు. పర్యాయాలు జైలుకు కూడా తరలించారు. చివరికి ఆయన కూతురు వివాహం ఉన్నప్పటికీ కేసీఆర్ వదిలిపెట్టలేదు. తనను అంతటి ఇబ్బందులకు గురిచేసిన సమయంలో రేవంత్ అనేక పర్యాయాలు కేసిఆర్ ను జైలుకు పంపిస్తానని హెచ్చరికలు జారీ చేశారు. గజ్వేల్ లో కూడా తొడగొట్టి ఇదే తీరుగా సవాల్ కూడా విసిరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ వ్యవహార శైలి ఒక్కసారిగా మారిపోయింది. కెసిఆర్ విషయంలో రేవంత్ జాలి ప్రదర్శిస్తున్నారు. ఉదారతను చూపిస్తున్నారు. అదుపులోకి తీసుకునే అవకాశం వచ్చినప్పటికీ.. ఆ దిశగా అడుగులు వేయడం లేదు.రేవంత్ చేస్తున్న పని జాలి కాదని.. మానసికహింస అని తెలుస్తోంది. వాస్తవానికి కెసిఆర్ 2023 ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేకపోయారు. తన రాజీనామా లేఖను గవర్నర్ కు ఇవ్వడానికి కూడా ఇష్టపడలేదు. రేవంత్ ముఖ్యమంత్రి కావడాన్ని కెసిఆర్ అసలు జీర్ణించుకోలేకపోయారు. అయినప్పటికీ రేవంత్ కెసిఆర్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆయన క్షేమం కోరి పరామర్శించారు.. ప్రభుత్వపరంగా ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షించారు. రేవంత్ చేతిలో అధికారం ఉన్నప్పటికీ ప్రత్యర్థుల విషయంలో ఏమాత్రం దూకుడు కొనసాగించడం లేదు. ప్రతీకారం తీర్చుకోవడం లేదు.. కాకపోతే ప్రత్యర్థులను ఎలా హింసించాలో అలానే హింసిస్తున్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా అరెస్టు చేయడం లేదు. ఎందుకంటే అలా అరెస్టులు చేస్తే ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది. అందువల్లే ప్రత్యర్థులపై మానసికంగా పగ తీర్చుకుంటున్నారు రేవంత్. రాజకీయాలలో సరికొత్త స్టైల్ అవలంబిస్తున్నారు.

## సంపాదకీయం

# శాంతిదూత కాదు.. యుద్ధ పిపాసి

ఒకసారి ఓడి నాలుగేళ్ళ తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చి, అమెరికా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడం చాలా అరుదైన అంశం. అలాంటి అరుదైన అవకాశం దక్కిన అమెరికా అధ్యక్షుల్లో గ్రోవర్ క్లీవ్ లాండ్ ఒకరు కాగా, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరొకరు. ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి అమెరికాలో స్థిరపడ్డ భారతీయులూ తమవంతు కృషిచేసారు. ఎన్నికల వరకు భారత్ తన మిత్రదేశం, మోడీ తన మిత్రుడంటూ పొగిడిన ట్రంప్‌కు అధికారం రాగానే అహం నెత్తికెక్కింది. అక్రమ వలసదారులంటూ అత్యంత చులకన చేసి, కొంత మంది భారతీయులకు సంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అత్యంత అవమానకరంగా ప్రవర్తించిన ట్రంప్ భారత్‌పై ఇంకా తన అక్కసును వెళ్ళగక్కుతూ భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ప్రయత్నించడాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించాలి. అధ్యక్ష ఎన్నికల ముందు వరకు రష్యాకు అనుకూలంగా, పుతిన్ కు రహస్య మిత్రుడిగా పేరొందిన ట్రంప్ తన అవసరం తీరగానే రష్యా పైన, రష్యాకు చిరకాల మిత్రదేశమైన భారత్‌పైన అసూయతో రగిలిపోతూ, టారిఫ్‌ల రూపంలో అర్ధరహితమైన ఆంక్షలు విధించడం అనైతికం. ఏఏదేశాలు ఎవరితో స్నేహం చేయాలో, ఎవరి వద్ద ఆయుధాలు కొనాలో నిర్ణయించడానికి అమెరికాకున్న హక్కేమిటి? అర్హతలేమిటి? ప్రపంచాన్ని శాసించమని ట్రంప్‌కు ఎవరు అధికారమిచ్చారు? ఇతర దేశాలపై అమెరికా కర్ర పెత్తనమేమిటి? ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం కారణం కాదా? రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో దేశాల నిర్వాకమే మూల కారణం. రష్యాతో చమురు ఒప్పందం కుదుర్చుకోవడమే భారత్ చేసిన తప్పిదంగా అమెరికా భావించడం, భారత్ రష్యాతో ఆయుధ, ఇతర వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మానుకోకపోతే అధిక టారిఫ్‌లు విధిస్తానని ప్రకటించి, అనుకున్న విధంగానే భారత్‌పై రెండు విడతలుగా 50% వరకు సుంకాలు విధించడం, ఇదే సందర్భంలో చిరకాల ప్రత్యర్థిగా భావించే చైనాపై కేవలం 30 శాతం టారిఫ్ విధించి, టారిఫ్ అమలుకు ఎక్కువ గడువును ప్రకటించడం ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు దర్పణం పడుతున్నది. మిత్ర దేశమంటూనే భారత్‌కు వెన్నుపోటు పొడవడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ ఇచ్చే సంకేతమేమిటి? భారత్ ఆర్థికంగా బలపడకూడదనే ఏకైక లక్ష్యమే ట్రంప్‌లో అగుపిస్తున్నది. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కు సంబంధం ఏమిటి? భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండడం వలన రష్యా ఆర్థికంగా బలపడి ఉక్రెయిన్‌పై యుద్ధం చేయగలుగుతుందనే ట్రంప్ వాదన సత్యదూరం. ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఆయుధ సహకారం అందించకపోతే ఇన్ని సంవత్సరాలుగా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధం చేయగలిగి ఉండేదా? నాటోలో చేరాలనే జెలెన్ స్కీ నిర్ణయమే పుతిన్ ఆగ్రహానికి, ఉక్రెయిన్‌తో యుద్ధానికి మూలకారణం. ఇప్పటికైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు తమ దేశం నాటోలో చేరబోదనే హామీ ఇవ్వగలడా? అమెరికా అందుకు ఉక్రెయిన్ ను ఒప్పించగలదా? ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి చరమగీతం పలుకుతానని ప్రగల్భాలు పలికిన డొనాల్డ్ ట్రంప్, యుద్ధం ఆపలేక చివరికి ఉరిమురిమి మంగళం మీద పడినట్టు నెపమంతా భారత్‌పై నెట్టి, ప్రతీకార సుంకాలతో భారత్‌ను బెదిరించడం దశాబ్దాల ప్రజాస్వామ్య అమెరికా చరిత్రకు మాయనిమచ్చ. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతునిచ్చిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ భారత్‌పై ట్రంప్ విధిస్తున్న వాణిజ్య సుంకాలను తప్పుబడుతూ, భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలను తెంపుకోరాదని సూచించడం గమనార్హం. అమెరికాలో ఇప్పటి వరకు ఎంతో మంది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. కాని ట్రంప్ వంటి నాయకుడొస్తే ఏం జరుగుతుందో బహుశా అమెరికన్లు ఊహించి ఉండరు. ఇప్పటివరకు తాను ఆరు యుద్ధాలను ఆపానని, తాను లేకపోతే అణ్వాయుధ యుద్ధం జరిగి ఉండేదని, భారత్- పాక్ మధ్య కూడా తానే మధ్యవర్తిత్వం వహించి, యుద్ధాన్ని నివారించానని ట్రంప్ పదేపదే పేర్కొనడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. ఉగ్రవాద దేశమైన పాక్‌కు మద్దతునీయడమే కాకుండా ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ సైనికాధిపతి మునీర్‌తో కలిసి శ్వేతసౌధంలో విందారగించడం ట్రంప్ దిగజారుడు తనానికి నిదర్శనం. అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించానని చెబుతున్న అమెరికా నేడు ఆర్థికంగా పతనమైపోయింది. ఇతర దేశాల బలహీనతలపై దెబ్బకొట్టి, కొర్రీలుపెట్టి పరాన్నజీవిలా మనుగడ సాగించే దుస్థితి అగ్రరాజ్యానికి ఏర్పడడం దౌర్భాగ్యం.తమ వద్దే ఆయుధాలు కొనాలని అమెరికా వాంఛించడం మూర్ఖత్వం. శాంతి వచనాలు వల్లించే అగ్రరాజ్యాధినేత ట్రంప్‌కు ఆయుధాలతో సంబంధమేమిటి? ఒక యుద్ధ పిపాసికి నోబెల్ శాంతి పొందాలన్న ఆశ, ఆరాటం ఎందుకు? అమెరికాపట్ల భారత్ జాగరూకత వహించాలి. భారత్‌పై కక్షతో అమెరికా అధ్యక్షుడు పాక్‌కు ఆయుధ ,ఆర్థిక సహాయం చేసే అవకాశముంది. ఆర్థికంగా పతనమై, ప్రజల తిరుగుబాటుతో ఛిన్నాభిన్నమవుతున్న పాక్‌కు అమెరికా వత్తాసు పలకడమేమిటి? భారత్ ఆర్థిక వ్యవస్థను మృత ఆర్థిక వ్యవస్థగా పేర్కొనడమే కాకుండా భారత్‌లో అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టవద్దని, భారతీయులకు ఉద్యోగాలివ్వరాదని ట్రంప్ బెదిరించడం హాస్యాస్పదం. అమెరికా ఆర్థిక వ్యవస్థలో భారతీయుల స్థానం కీలకమైనది. ఈ విషయాన్ని విస్మరించడం ట్రంప్ హ్రస్వదృష్టికి నిదర్శనం. అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా, భారత్ ఎప్పటి మాదిరిగానే రష్యాకు మిత్రదేశంగా మెలగాలి. అమెరికా దురహంకారానికి లొంగకుండా భారత్ అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలి.

# ఆదివాసీ హక్కుల హననం ఇంకెన్నాళ్లు?



కొండకోనల్లో గలగలాపారే సెలయేళ్ళ మధ్య, పచ్చని ప్రకృతివడిలో జీవించే ఆదివాసీల హక్కులు, సంస్కృతులు, భాషలు, జీవనశైలుల గురించి చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినం ముఖ్యఉద్దేశాన్ని మరచి మూడు దశాబ్దాలకు పైగా అయింది. పాలకులు దీన్ని ఒక జాతరలాగా లేదా ఒక పండుగగా దీన్ని మార్చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతోన్న విధ్వంసం వారి జీవితాల పాలిట శాపంగా మారింది. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలు గానీ, కనీస మౌలిక సదుపాయాలు గానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులపై ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో 26 మందితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆదివాసీ దినం తేదీని ఖరారు చేశారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం నేటికి ఐదువేల ఆదివాసీ తెగలు, 6700 భాషలు మనుగడలో ఉన్నాయి. మన దేశంలో 467 ఆదివాసీ తెగలు ఉండగా, వాటిలో 92% ఈనాటికీ అడవిపైనే ఆధార పడి, అర్ధాకలితో జీవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 37 కోట్ల మంది ఆదివాసీలు వివిధ రకాల వివక్షలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతుల రక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాలు, విధానాలు, అభివృద్ధి ఆశయాలు ఆచరణలో తుంగలో తొక్కేస్థితి. ఆదివాసీల అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితిలో సంతకం చేసిన భారతదేశంలో ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుష విధ్వంసకాండ ఫలితంగా నిలువనీడ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం చేపడుతోన్న ఆదివాసీ వ్యతిరేక చర్యలు వారిని నిత్యనిర్వాసితులుగా తయారు చేసింది. ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి పదవి ఇచ్చినంత మాత్రానే మోడీ ప్రభుత్వం ఆదివాసీలకు ఎంతో చేసినట్లు ప్రచారం చేస్తోంది. కానీ కనీసం రాష్ట్రపతి స్వగ్రామంలో సైతం కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని కప్పిపెడుతోంది కేంద్రంలోని ప్రభుత్వం. 805 ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని 1980లో వేసిన భూరియా కమిషన్ చేసిన సిఫార్సులను సైతం బుట్టదాఖలు చేశారు. ఐదవ షెడ్యూల్‌లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల 1 ఆప్ 70 లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణ కోసం శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకోగలిగారు. ఆ ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారు. కానీ ఆచరణలో అవి అమలు చేయడంలేదు. ఇక అడవులనూ, వనరులనూ, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం చేస్తోంది. అదానీకి, అంబానీకి, మిట్టల్‌కు అటవీ సంపద కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. అంతకంటే ఘోరంగా 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టప్రకారం ఆదివాసీలుగా నిర్ధారించబడని వారంతా నేరస్థులు. కనుక వారిని అడవుల నుంచి గెంటివేయాలన్న తీర్పు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉంది. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా వున్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేయడానికి అటవీ సంరక్షన నియమాల పేరుతో 2023 లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటి వరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతాయి.
మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్‌ను సృష్టిస్తామంటూ మోడీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. గత మార్చిలో చత్తీస్ గఢ్ రాష్ట్రంలో 7000 ఎకరాల్లోని చెట్ల నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో గత మే నెలలో 2324 ఎకరాల్లో 1,23,000 చెట్లు నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో బైలదిల్లా 1, బైలదిల్లా 2, బైలదిల్లా 3 గనులను ప్రైవేటుపరం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దంతెవాడ, కాంకేరు జిల్లాల్లో 7000 ఎకరాల గనులు 50 సంవత్సరాలకు లీజుకిచ్చారు. బాక్సైట్ ఖనిజాల కోసం తూర్పు కనుమలు జల్లెడ పడుతున్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే 58 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు దానికి హాజరయ్యారంటే ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఎపిఒ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేస్తోన్న చర్యలు ఆదివాసీల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నాయి. అటవీ భూములలో టైగర్ జోన్లు, ఎలిఫెంట్ జోన్లు, ఎకో టూరిజం సౌకర్యాలు వంటి కొన్ని అటవీయేతర కార్యకలాపాలను ప్రభుత్వం అనుమతిస్తోంది. వీటికి ప్రపంచ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా భారత దేశంలో గత 50 ఏళ్ళలో దాదాపు 5 కోట్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక పోషకాహార లోపం, రక్తహీనత వారిని అనారోగ్య కుహరంలోకి నెడుతోంది. రక్షిత మంచినీరు, వైద్యం వారికి అందని ద్రాక్షగానే మిగిలింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసీలు తమ హక్కుల కోసం, ప్రత్యేక సంస్కృతీ సాంప్రదాయాల రక్షణకోసం, అడవులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ మార్పుకోసం జరిగే ఉద్యమాల్లో ఆదివాసీల హక్కుల సాధన కూడా ఒక భాగం. ఆ ఉద్యమాల ద్వారానే ఆదివాసీల హక్కుల సాధన సాధ్యమవుతుంది.

# బీహార్‌లో ఈసీ ఘరానా మోసం




ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్-ఇ.సి) తాజాగా విడుదల చేసిన అడ్వర్టయిజ్‌మెంట్ల హడావుడి పచ్చి కపటత్వానికి పరాకాష్టగా వుంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా తాను చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓట్ల పరిశీలన(సర్)లో అందరినీ కలుపుకుని పోతున్నట్టు చాటుకునేందుకే అది ఉద్దేశితమైంది. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలూ పాల్గొంటున్నాయని ఆ అడ్వర్టయిజ్‌మెంట్ చెబుతున్నది. ఇప్పటి వరకూ దేశంలో తీసుకువచ్చిన ఎన్నికల సంస్కరణలన్నీ ఇ.సి, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే జరిగాయి. ఆఖరుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి) కూడా రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రాతిపదికతోనే రూపొందింది. ఎం.సి.సి కి ఎలాంటి రాజ్యాంగ ఆధారం లేకున్నా ఈ పద్ధతికి వున్న బలం, దృఢత్వం వల్ల దాని అమలుకు సవాళ్లు లేకుండా పోయాయి.బీహార్‌లో సర్ నేపథ్యంలో జాతీయ పార్టీలన్నీ ఇ.సి తో చర్చలు జరిపినా ఈ భారీ కసరత్తు చేపట్టబోతున్నట్టు కనీస సూచనగా కూడా చెప్పింది లేదు. కనుక ఇ.సి చెబుతున్నట్టు ఇది అందరి భాగస్వామ్యంతో నడుస్తున్నదనడం కన్నా సత్యదూరం మరేమీ వుండదు.ఏమైనా, ఈ విషయంలో మొదటి దశలో ఇ.సి ఒక బూటక లక్ష్యం వెల్లడించిన తీరులోనే తేలిపోయింది. ఇది అత్యంత ఆందోళన కలిగించేదని. ఇది ఏ విధంగానూ పున:పరిశీలన కానే కాదు. నిజానికిది మొత్తం తిరగదోడే తతంగం. స్వతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పిన తీరు మౌలికంగా వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొప్ప నమూనాగా తీర్చిదిద్దబడింది. మొదటి ఎన్నికల కమిషనర్ దీనికి రెండు ప్రాథమిక కొలబద్దలపై వాస్తవ రూపమిచ్చారు. మొదటిది- సర్వజనులకూ ఓటు హక్కు ఇవ్వడం. రెండవది-ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యత ఎన్నికల సంఘానిది తప్ప వ్యక్తిగతంగా ఆ ఓటర్లపై వుంచకపోవడం. రాజ్యాంగంలోని 326వ అధికరణం సార్వత్రిక ఓటు హక్కు కల్పించాలని స్పష్టంగా చేస్తున్న నిర్దేశం వల్లనే ఇది జరిగింది. పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఏ సమయంలోనూ ఓటరుపై పెట్టింది లేదు. 326వ అధికరణాన్ని గనక లోతుగా పరిశీలిస్తే ఓటు హక్కు సార్వత్రిక కల్పనపై తప్ప పౌరసత్వంపై వక్కాణింపు ఇవ్వలేదు. ఓటర్ జాబితాల పరిశీలన నిరంతరం జరుగుతుంటుంది. ఆ విధంగా తాజా పర్చే ప్రక్రియకూ భరోసా వుంటుంది. ప్రస్తుత ఇ.సి పరమ పవిత్రమైందిగా చెబుతున్న 2003 ఓట్ల సవరణలో కూడా ఓటర్ల నుంచి పౌరసత్వ ఆధారం ప్రత్యక్షంగా అడిగింది లేదు. ఇ.సి పాత రికార్డులు, ఆ కాలపు మీడియా నివేదికలు ఈ వాస్తవానికి నిదర్శనంగా వున్నాయి. కానీ సర్ ప్రక్రియ కృత్రిమంగా సృష్టించిన పేరు గనకే ఈ రికార్డులలో ఎక్కడా కనిపించదు. అది సమగ్రమైంది కాదు, స్థూలమైందీ కాదు. ఇది పౌరసత్వాన్ని నిరూపించే బాధ్యత ఓటరుపై మోపుతున్నది. మొదటి నుంచి అనుసరిస్తున్న ప్రాథమిక సూత్రాలకే ఇది వ్యతిరేకం. జులై 27న ఇ.సి విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు 7.24 కోట్ల నమోదు (ఎన్యూమరేషన్) పత్రాలు సేకరించబడ్డాయి. ఈ పేర్లు మాత్రమే రిజిస్టర్‌లో చోటు పొందుతాయి. కానీ 2025 జూన్ 24న సర్ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు వున్నాయి. మిగిలిన వారు చనిపోయారనీ (22 లక్షల మంది) తమ నివాసాన్ని శాశ్వతంగా మార్చుకోవడమో లేక ఆచూకీ తెలియకపోవడమో (36 లక్షలు) జరిగిందనీ, ఒకటి కన్నా ఎక్కువ చోట్ల నమోదైనారనీ (7 లక్షలు) ఇ.సి చెబుతున్న మాట. తక్కిన వారు కారణమేదైనా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడటం లేదని (వీరి సంఖ్య చెప్పడం లేదు) అంటున్నది. సర్ ఉత్తర్వు ప్రకారం ఈ 65 లక్షల మందికి ఓటర్ల జాబితా డి.ఇ.ఆర్ లో చోటు వుండదు. నిజంగా ఇంత పెద్ద సంఖ్య చాలా ఆందోళన కలిగిస్తుంది. 2020 ఎన్నికలలో బీహార్ ఓటర్ల సంఖ్య 7.36 కోట్లయితే 2025లో అంతకన్నా తక్కువగా వుంటుందన్న మాట. గత రికార్డులను బట్టి చూస్తే ఇది అత్యంత అసాధారణ పరిణామం. అదే అనేక ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఎవరైనా సరే శాశ్వతంగా రాష్ట్రం నుంచి వలస వెళ్లిపోయారని నిర్ధారించే ముందు ఒక్కొక్కరి విషయమై క్షుణ్ణంగా విచారణ జరపాల్సిన అవసరం వుండదా? కేవలం 30 రోజులలో 36 లక్షల మంది వ్యక్తులు శాశ్వతంగా వలస పోయారని విచారణ చేయడం ఎలా సాధ్యమవుతుంది? బీహార్‌కు చెందిన వలస కార్మికులపై చేసిన ఒక అధ్యయనం ప్రకారం వారిలో 90 శాతం మందికి ఈ ఫారాలు సమర్పించడం మాట అటుంచి అసలు సర్ గురించి తెలియనే తెలియదు. ఇక పెద్ద సంఖ్యలో చనిపోయినట్టుగా ప్రకటించిన వారి విషయానికి వస్తే 2025 సంపూర్ణ జాబితాలో ప్రస్తావనే లేకుండా దీన్ని ఎలా నిర్ధారిస్తారన్నది కూడా ప్రశ్న. ఒక్కసారి గనక అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మొత్తం డి.ఇ.ఆర్ ప్రచురించినట్టయితే ఇది మరింత స్పష్టమవుతుంది. తీవ్రమైన తేడాలున్నట్టు అర్థమవుతుంది. జాబితా ప్రామాణికత గురించి ఒక అంచనాకు రావడానికి వీలుగా ప్రముఖ సెఫాలజిస్టు యోగేంద్ర యాదవ్ ఓటరు జనాభా నిష్పత్తి (ఇ.ఆర్) అనేది రూపొందించారు. జులై నెల మొదట్లోనే బహుళ పార్టీల ప్రతినిధివర్గం కలుసుకున్నప్పుడు బీహార్ ఓటర్ల జాబితాలో 20 శాతం బూటకమని సి.ఇ.సి ప్రకటించారు. ఆ కారణంగా వాటిని తొలగించాలని సి.ఇ.సి చెప్పిన నేపథ్యంలో ఈ లెక్క అవసరమవుతుంది. అసలు మొత్తం ప్రక్రియ ముగియకుండానే ఇలాంటి నిర్ధారణ ప్రకటించడమంటే దాన్ని ముందే నిర్ణయించారనీ, ఇష్టానుసారం నిర్ణయించారని భావించాల్సి వుంటుంది. జనాభా అంచనాలపై సాంకేతిక బృందం నివేదిక (2019) లోనూ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు రాష్ట్రాల వారీగా సంవత్సరాలు, వయస్సుల వారీగా జనాభా లెక్కల ప్రాతిపదికన తయారు చేసిన అంచనాలు ఇందుకు అత్యుత్తమమైన ఆధారవనరుగా వుంటాయి. ఇటీవల అంటే జనవరి 2025లో కూడా భారత ప్రభుత్వం, ఇ.సి.ఐ లు ఈ అంకెలనే ఉపయోగించుకున్నాయి. డి.ఇ.ఆర్ లో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఆ వయస్సుల వారీ సంఖ్యతో భాగిస్తే ఇ.ఆర్ నిష్పత్తి వచ్చేస్తుంది. ఈ స్కోరు వంద శాతం వస్తే బాగా చక్కగా సరిపోయినట్టు భావించాలి. 2024లో చూస్తే ఈ అఖిల భారత స్కోరు 99 శాతం వుంది. తేడా ఒక్క శాతమే గనక ఇది ఆరోగ్యకరమైన పరిస్థితి. 97 శాతం స్కోరుతో బీహార్ జాతీయ సగటు కంటే కొంత వెనకబడి వుంది. అంటే ఆ ఓటర్ల జాబితా పెంచడంగాక కొంచెం తగ్గించబడిందని భావించాలి. జూన్ 24న సర్ ప్రకటన వెలువడిన రోజున బీహార్‌లో ఇ.ఆర్ నిష్పత్తి 97 శాతం. అప్పటికి ఇ.సి చెప్పినట్టు సర్ ప్రకారం మరింత కుదించక ముందే అంత తక్కువగా వుందన్నమాట. గత అయిదు ఎన్నికలతో పోలిస్తే ఇది చాలా ఆకస్మికమైన తీవ్రమైన తగ్గుదల. అంతేగాక మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగా వుంది.

# మంథనిలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని నియోజకవర్గ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర లో గల కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ స్థానిక బస్టాండ్ లో యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలతో రాఖీలు కట్టించు కొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి డిపో మేనేజర్ తో మాట్లాడి మహిళల ప్రయాణ సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. మేనేజర్ సానుకూలంగా స్పందించి బస్సులు అదనంగా ఏర్పాటు చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...**

యువజన కాంగ్రెస్ 1960లో స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య యువజన విభాగం, యూత్ కాంగ్రెస్ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి విభాగం యూత్ కాంగ్రెస్ అని తెలిపారు.యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చి అనేకమంది దేశవ్యాప్తంగా ప్రముఖంగా రాజకీయాల్లో ఉన్నారని తెలిపారు.యువత రాజకీయంగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ మంచి ప్లాట్ ఫామ్ అని ఈ సందర్భంగా తెలిపారు.గత 10 సంవత్సరాలు యువజన కాంగ్రెస్ ప్రతి గ్రామాల తిరుగుతూ గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ కమిటీలు వేసి అనేక ధర్నాలు, దీక్షలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి యువజన కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందిస్తుందో వాటిని అర్హులైన నిరుపేదలకు అందించే విధంగా ప్రజలకు నాయకులు శ్రీధర్ బాబు కి మధ్య యువజన కాంగ్రెస్ వారధిల పని చేస్తుందని తెలిపారు.యువజన కాంగ్రెస్ నాయకులు ప్రియతమ నేత రాష్ట్ర మంత్రి అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు ఏదైతే ఈ నియోజవర్గాన్నే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకుపోతు ఉన్నారని అన్నారు.ఈ ప్రాంతంలో విద్య వైద్యం మౌలిక సదుపాయాలు తాగునీరు సాగునీరు అందిస్తూ అన్ని రంగాలలో మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారని, శ్రీనుబాబు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వారు పరిష్కరిస్తూ ప్రజల బాగోగులు చూసుకుంటున్నారని వారు తెలిపారు.శ్రీధర్ బాబు, శ్రీనుబాబు నాయకత్వంలో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా శ్రీధర్ బాబుని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు శక్తి వంచన లేకుండా పని చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాకు స్ఫూర్తి కొమురంభీం

- ఆదర్శంగా నిలిచేది ఆదివాసీ జాతినే
- కొమురంభీం వారసులుగా ముందుకెళ్లాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అగ్నిధార న్యూస్ మంథని :**నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ జాతినేనని, ఇందుకు పలిమెల మండలవాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మల్హర్ మండలం కొయ్యూర్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలిలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకుసాగలేదన్నారు. కొమురంభీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. మల్హర్ మండలం చూస్తే ఇక్కడ ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కానీ ఇక్కడ మనం కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్ధంతి, జయంతిలతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. కొమురంబీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్ఫూర్తిని చాటాలన్నారు. అయితే చదువస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు.మల్హర్ మండలం కొయ్యూర్‌లో కొమురంభీం విగ్రహావిష్కరణ సందర్బంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన దైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, అలాంటివాళ్లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఈ సందర్బంగా పిలుపునిచ్చారు.

# ఘనంగా ఆదివాసి దినోత్సవం

**హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి.**

**హక్కుల సాధన కు సమతా సైనిక దళ్ ఎల్లప్పుడు ముందుంటుంది.**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్,**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** హక్కుల సాధనకు ఎస్సీ ఎస్టీ బీసీల అంతా ఐక్యంగా పోరాడాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఎన్టిపిసి పరిధిలోని న్యూ పోరటపల్లి గ్రామంలో ఆదివాసీల పోటి సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సోయం జనార్ధన్, గ్రామ పెద్దమనిషి ఆత్రం చంద్రయ్యలు ఆదివాసి జెండాను ఆవిష్కరించి అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యుడు ముడిమడుగుల సురేష్ తో కలిసి హాజరై కొమురం భీమ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈ దేశ మూలవాసులైన ఆదివాసీల జీవితాలు ఇంకా దుర్భర పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన చెందారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ హక్కులు రిజర్వేషన్ లు కల్పించినప్పటికీ, ఈ దేశ పాలకులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి సామ్రాజ్యవాదులకు దళారులకు కొమ్ముకాస్తూ దేశ సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. హక్కుల సాధన కోసం దేశంలో నూటికి 85 శాతం మంది ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం చేపట్టాలన్నారు. అనేక ప్రాంతాల్లో గిరిజనులు ఇప్పటికీ గుడిసెల్లో ఉంటున్నారని వాపోయారు. గిరిజనులు ఐకమత్యంగా ఉంటూ హక్కులు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు సాధించుకునేందుకు ముందుకు రావాలన్నారు. అందుకు సమతా సైనిక దళ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో తాము సమత సైనిక దళ్ సమతా ఫౌండేషన్ల ద్వారా అందరికీ కూడు, గుడ్డా విద్యా, వైద్యం, ఉపాధి అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు తగిన గుర్తింపు ఇస్తూ సంక్షేమ ఫలాలను ప్రతి ఆదివాస బిడ్డకు అందించే విధంగా పాలకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ పోరటపల్లి గ్రామ పెద్దలు ఆత్రం పురుషోత్తం, కురిసేంగ నారాయణ, ఆత్రం హరీష్, గుర్రాల సమ్మయ్య, ఆత్రం శేఖర్, ఆత్రం శంకర్, ఆత్రం కుమారస్వామి, గుర్రాల శేఖర్, ఆత్రం నగేష్, ఆత్రం రమేష్, ఆత్రం పెద్దలు, ఆత్రం భూమయ్య, గుర్రాల కుమార్, గుర్రాల ప్రసాద్, కురిసెంగ వెంకటేష్, సోయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో రాఖీ పండుగ సంబరాలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బద్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాఖీ పండగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాణి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవిత్ర మైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ అని,వారు అన్నారు. కార్యక్రమంలో,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్, రషీద్, ఆంజనేయులు,తది తరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో డ్రైనేజీ అస్తవ్యస్తం

– రోడ్డుకి ఇరువైపులా పేరుకుపోయిన చెట్లు చెత్తాచెదారం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సమస్యల సర్వేలో భాగంగా సిపిఎం పార్టీ బృందం మంథని మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో పారిశుధ్యం పట్ల గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్న గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు సరిగా పనిచేయడం లేదని జిల్లా కలెక్టర్ పారిశుధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపిన గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండలాధికారులు కూడా గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. మురికి కాలువల్లో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుందని రోడ్డుకి ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయిందని వీధిలైట్లు కూడా అక్కడక్కడ సరిగ్గా వెలగడం లేదని తాగునీటి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ కలపడం లేదని ప్రజలు తమ సమస్యలను సిపిఎం పార్టీ బృందానికి తెలియజేయడం జరిగింది. అధికారులకు గ్రామల్లోని సమస్యలను తెలియజేసి మండల, జిల్లాస్థాయి అధికారులు గ్రామాలను పర్యటించి సమస్యలను పరిష్కరించేలా చేస్తామని సిపిఎం పార్టీ బృందం ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఇందులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తో పాటు సిపిఎం పార్టీ నాయకులు బూడిద గణేష్, గొర్రెంకల సురేష్ ,మంథని లింగయ్య, తదితరులు సిపిఎం పార్టీ సర్వేలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిస్వార్ధ సేవకుడిగా పనిచేస్తున్నా అమ్ముల ఓదెలు

**అగ్నిధార న్యూస్ శంకరపట్నం :** శంకరపట్నం మండలం అముదాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమ్ముల ఓదెలు గ్రామ అభివృద్ధికి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో విజయవంతంగా అమలులో కీలక పాత్ర పోషించారు.ఈ పథకం అమలు సందర్భంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొపగోని భాసవయ్య గౌడ్ సూచనల మేరకు మార్గదర్శకంగా నిలిచారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అముదాలపల్లి గ్రామంలో ఇంటి నిర్మాణానికి ఎంపికైన లబ్ధిదారుల ఖాతాల్లో మొదటి విడతగా రూ.1,00,000/- జమ చేయడం విజయవంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అమ్ముల ఓదెలు చురుకైన పాత్ర వహిస్తూ లబ్ధిదారులకు అవసరమైన మార్గనిర్దేశకాలు చేస్తూ సహాయ సహకారాలు అందించారు.ఈ ఫలితంగా ఇందిరమ్మ ఇండ్ల పథక లక్ష్యాలు సకాలంలో ప్రజలకు చేరాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో భాగంగా తాండ్ర లావణ్య,గడ్డం స్వరూప,నాంపల్లి విజయ,ఇనకొండ లక్ష్మి,గడ్డం స్వప్న,రాధరపు కవితలకు చెక్కులు అందించారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాఖీలు కట్టిన చిన్నారులు



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి పలువురు మహిళలు, చిన్నారులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## ఘనంగా మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు

సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం


పేద పిల్లలకు పండ్లు పంపిణీ..



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సిక్కు వాడలోని పేద పిల్లల మధ్య కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు., అంతకుముందు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో దుర్గం నగేష్ , సాయి, శ్రీకాంత్ , సురేష్, రఘు, యువరాజు, మహేష్ తదితరులు బ్లడ్ బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమకు ఆదర్శమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ విద్య వైద్యం మొదలైన సదుపాయాలు అందేలా ఎంతగానో కృషి చేస్తున్నారు, దుర్గం నగేష్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో పది కాలాలపాటు చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు.: ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వచనాలు దుర్గం ప్రమీల, సింగర్ కామెర పద్మ, సమత సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి సంతోష్, చందనగిరి శివప్రసాద్, గన్న మహేష్ ,రామచందర్, గోదావరిఖని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి సంపత్, సిబ్బంది రాజు ,వందన, లలిత తదితరులు పాల్గొన్నారు

# అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం



## పట్టణ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేశంలోనే మూడవ నూతన కేంద్రాని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమర్ రాజా గ్రూప్ ఆధ్వర్యంలో రాజన్న ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేవశంలోనే మూడవ కేంద్రం మహబూబ్ నగర్ పట్టణకేంద్రం లో ప్రారంభించడం సంతోషించాల్సిన విషయమని పాలమూరు నిరుద్యోగ యువతకు ఇదొక సువర్ణా ఆ వకాశమని,గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక,సాఫ్ట్ స్కిల్ మరియు జీవన నైపుణ్యాలను అందించి, వేలాది మంది గ్రామీణ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప ప్రయత్నం అని,ఆరు నెలల మల్టీ స్కిల్ టెక్నీషియన్ కోర్సులో బాగంగా ప్రాక్టికల్ థియరీ ట్రైనింగ్ తో పాటు పరిశ్రమల ప్రత్యక్ష అనుభవంతో ఉద్యోగ అవకాశాలు అందిస్తుంది, ఆరు నెలల కోర్సులో ఉచిత బోజన వసతి మరియు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తూ మన పాలమూరు గ్రామీణ ప్రాంత యువతకు అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధుల బృందంతో మరియు అమర్ రాజా మరియు రాజన్న ఫౌండేషన్ సబ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** జహీరాబాద్ రాంనగర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగినది ఓంకారం గణపతి గౌరీ గాయత్రి మహా మృత్యుంజయ మంత్రం తో పాటు హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం హనుమాన్ భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి కాలనీవాసులు పాల్గొన్నారు

## రక్త సంబంధాలను దూరం చేసుకోకండి.. రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోండి..

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** రక్త సంబంధాలను దూరం చేసుకోకండి.. రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోండి.. అన్న,చెల్లెల్ల బంధం,అక్కా, తమ్ముళ్ళ అనుబంధం,ఈ సృష్టిలో పవిత్రమైనది, ప్రపంచంలో దేనితో పోల్చలేనిది.. కాలం మారుతున్నా కొద్దీ మానవ వీలువలు,మంటకలుస్తున్నాయి.. డబ్బు కోసం,ఆస్తుల కోసం తొడబుట్టిన అక్కచెల్లలను దూరం చేసుకుంటున్నారు..క్షనిక ఆవేశంలో అన్న కొట్టిండని, తమ్ముడు తిట్టిండని, అ ఇంటి ఆడబిడ్డలు అలిగిపోయి శాశ్వతంగా కుటుంబాలకు దూరంగా,బ్రతుకుతున్నారు.ఈ రాఖీట్ల పున్నానికన్నా అక్క, చెల్లమ్మల మనసు మార్చుకొని.. అన్న చేతికి రాఖి కట్టెందుకు, తమ్ముడు మీద ప్రేమ చూపెందుకు అక్కచెల్లలు వస్తారని ఆశిద్దాం.. బంధాలు,బంధుత్వాలు బలంగా ఉంటేనే భావితరాలు మనల్ని గుర్తుంచుకుంటాయి..పవిత్రమైన అన్న, చెల్లల్ల అనురాగం అక్క తమ్ముళ్ల మమకారమే ఈ రక్ష బంధన్.. అన్నారు.సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి బాబురావు.

## భారతీయ సంస్కృతిలో సోదరుడు సోదరీ బంధం చాలా గొప్పది



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలంలోని సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ నివాసంలో రాఖీ పండగ సందర్భంగా ఆయన సోదరి రాఖీ కట్టి వెంకటేష్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవిత్ర మైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ అని వారు అన్నారు. కార్యక్రమంలో,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పాస్ బుక్కు పొందిన ప్రతి ఒక్కరూ రైతు బీమా దరఖాస్తు చేసుకోండి

**మార్కెట్ ఛైర్మన్ యాట గీత నరసింహ**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో గల రైతులు ఈ నెల 13వ తేదీ లోగా అర్హులైన రైతులందరూ రైతు బీమా కోసం నమోదు చేయించుకోవాలని ఆమనగల్లు మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీత నర్సింహా తెలిపారు. శనివారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో మాట్లాడుతూ, కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు గతంలో బీమా సౌకర్యం చేసుకొని రైతులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండి, 59 సంవత్సరాల మధ్యలో ఉన్న రైతులు అర్హులని, కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, ఇదివరకు రైతు బీమా నమోదు చేయని రైతులు వారి పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని పేరు, వారి నామిని ఆధార్ కార్డు సంబంధిత



వ్యవసాయ విస్తరణ అధికారికి గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేయించుకోవాలని యాట గీత నర్సింహా కోరారు. ఈ కార్యక్రమంలో,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం, మానయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్,దళపతి, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ పెద్దమందడి వనపర్తి జిల్లా:**పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన బి.ఆర్.ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కొత్తకాపు సాయిరెడ్డి, మొగిలి రాజవర్ధన్ రెడ్డిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వారి ఇళ్లలో స్వయంగా వెళ్లి పరామర్శించారు. బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకొని అవసరమైన సహాయాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ సందర్శనలో మాజీ జడ్పిటిసి రఘుపతిరెడ్డి, వేణు యాదవ్, సునీత తిరుపతయ్య, సతీష్, జగదీశ్వర్ రెడ్డి, విజయ్ చారి, అభిజిత్, వెంకట్రాములు గౌడ్, ఉసేనయ్య, జలంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ

**రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గ సోదరి మనులందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆయన సోదరి రామేశ్వరమ్మ కుమార్తె సరళ ఎమ్మెల్యే కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, పవిత్ర మైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ అని, సోదరుడు తన సోదరికి జీవితాంతం రక్షణగా అండగా ఉంటానని రక్షాబంధన్ ద్వారా హామీ ఇస్తాడు అన్నారు. కార్యక్రమంలో, ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారు లు దుర్గా ప్రసాద్ రెడ్డి, కృష్ణ వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల కేంద్రంలో నీ ఇందిరా నగర్ కమాన్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్భయంచడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాల్ రాజు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీస బాల్ రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ లో నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ ఒక మంచి వేదిక అని అన్నారు.అదే విధంగా కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అండతో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిల గెలుపు కొరకు మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లో కి తీసుకెళ్తామని కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి



ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ,కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు పుస్తకాల రాహుల్ నాన్ని యాదవ్, అనిల్ గౌడ్ ,విజయ భాస్కర్, రవి,సైదులు ఆరిఫ్,పాండు రంగా రెడ్డి, ఆంజనేయులు, దున్న భాస్కర్,బండి సుదర్శన్, వెంకటేష్, మాలిక్, ప్రేమ్ కుమార్,వెంకట్ రెడ్డి, మధు కాంత్ జంగయ్య తదితరులు ఉన్నారు.

## పవిత్రమైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలలోని మక్తా మాదారం గ్రామంలో మార్కెట్ ఛైర్మన్ యాట గీత నరసింహ నివాసంలో రాఖీ పండుగ సందర్భంగా నివాసంలో ఆయన సోదరి కుమార్తె ఆయనకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ యాట గీతా నరసింహ మాట్లాడుతూ, పవిత్ర మైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ అని, సోదరుడు తన సోదరికి జీవితాంతం రక్షణగా అండగా ఉంటానని రక్షాబంధన్ ద్వారా హామీ ఇస్తాడు అన్నారు. రక్షాబంధన్ కు పేద ధనిక తేడా లేదు అన్నారు. కార్యక్రమంలో, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

**ఎమ్మెల్యే సహకారంతో చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీకి చెందిన వెంకటాపూర్ పుట్టి జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతు మేరు గైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందడం ఆర్థిక ఇబ్బందుల వలన హాస్పిటల్ పేపర్ లను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన 60,000 వేల రూపాయలు బాధితురాలికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఈ కార్యక్రమంలో, నీలకంఠ మంజు నాథ్, శశాంక్, దీక్షిత్ ,పుట్టి సాయిలు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ, మాట్లాడుతూ, యువత రాజకీయాలలో కి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు, మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, యువజన సంఘాల అనుబంధ సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, బచ్చు రామకృష్ణ,ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, అంజయ్య,రమేష్, చంద్రశేఖ యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు దళపతి, బాణావతి శంకర్ నాయక్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్ నాయక్, కిష్టాలు, మహేష్, జంగిలి కొండలు ,రేవెల్లి రాజు, మారేపల్లి శ్రీను, రాణి, దాసరి మహేష్, సమీర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పవిత్రమైన బంధానికి రక్ష బంధన్ రాఖీ పండుగ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో రాఖీ పండగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాణి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవిత్ర మైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ అని,వారు అన్నారు. కార్యక్రమంలో,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్, రషీద్, ఆంజనేయులు,తది తరులు పాల్గొన్నారు.

# అమలు గాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం

**అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి**
**– మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా** పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ....కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కారు కక్ష కారణంగా ఈ ఏడాది ఎస్ ఆర్,ఎస్పి ఆయకట్టు పడవుపడిందన్నారు..ప్రస్తుతం నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో మొత్తంగా 6 లక్షల ఎకరాలకే నీళ్లివ్వాలని నీటి నిర్వహణ కమిటీ కమిటీ నిర్ణయించిందని,రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా, 3,93,430 ఎకరాల్లో వరిపంటకు,78,307ఎకరాల్లో ఆరు తడి పంటలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు!ఎస్సారెస్పీ ఫేజ్–1 లో 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ప్రభుత్వం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించింది,అంటే దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఈ ప్రభుత్వం ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.! ఎస్ ఆర్ ఎస్ పి కింద 6.5 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరు ఇస్తామని గత నెలలో చెప్పి, ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం దారుణమని అన్నారు.ఫేజ్–2 ఊసేలేదని చెప్పారు. లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పుడు నీటి లెక్కలు ప్రకటించడం ఏంటి అని ప్రశ్నించారు.!ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకే సాగునీరు దిక్కులేకుండా పోయిందని, ఎల్ఎండీ ఎగువన ఉన్న ఆయకట్టుకే పూర్తిస్థాయిలో నీరివ్వలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదన అన్నారు.!కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా సాగునీరందించామని ప్రగల్బాలు పలుకుతూ గత యాసంగిలో ఆయకట్టుకు నీరందిస్తామని కాంగ్రెస్ ప్రకటించి తుదకు నీరివ్వలేక చేతులేత్తేసిందని అన్నారు.ఉమ్మడి పాలనలో ఏనాడూ మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత 2022 లోవానకాలం, యాసంగి కలిపి ఏకంగా24,30,753 లక్షల ఎకరాలు సాగవడం చరిత్రలోనే రికార్డు.అందేలా సాధ్యమైందంటే కాళేశ్వరం ప్రాజెక్టు చలవేనని, 2019లో ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందనిచెప్పారు.కాకతీయ కాలువనే కాదు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం అను సంధానించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నీటితో నింపింది.! ప్రస్తుతం ఎస్ ఆర్ ఎస్ పి , ఎల్లంపల్లి, కడెం లో 55 టిఎంసి లు ఉంటే 550 టిఎంసి నీటిని ఎన్ని ప్రాజెక్టుల్లో నింపుతారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ కు సంబంధించి.. యూరియాతో పాటు డి ఏ పి, పొటాష్, కాంప్లెక్స్, ఎస్ ఎస్ పి ఎరువులు కలిపి 22 లక్షల మెట్రిక్ టన్నులు ఇచ్చినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. కానీ రాష్ట్రంలో యూరియా 9 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే, 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చారని, ఇంకా కావాల్సిన యూరియా 5 లక్షల మెట్రిక్ టన్నులు అందాల్సి ఉందని,యూరియా వాడకం ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎక్కువగా అవసరం ఉంటుందని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతో రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నదని, పాస్ బుక్ ఆధార్ కార్డు చూపిస్తే ఎకరానికి ఒక బస్తా యూరియా ఇస్తున్నానని చెప్పారు.ప్రైవేటు షాపుల్లో యూరియా బస్తా కావాలంటే 266 బదులు 350 నుండి 400 వరకు అమ్ముతున్నారని, దానితో పాటు 400 రూపాయలు గంట గోళీలు, లేదా 650 రూపాయలు ట్రై గోల్డ్‌తీసుకోవాలనినిబంధనలు పెడుతున్నారని గుర్తు చేశారు. ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వానికి ముందుచూపు లేక పోవడమే, రేవంత్ సర్పంచ్ రైతాంగాన్ని ఆదుకునేందుకు కాళేశ్వరం నుండి నీటిని పంప్ చేసి, రిజర్వాయర్, చెరువు నింపి ఉంటే, రైతు 4 ఎకరాలు ఉంటే 2 ఎకరాలు మాత్రమే పంట వేసిన రైతు, 4 ఎకరాల్లో సాగు చేసే వారిని,రైతులకు సకాలంలో ఎరువులు లేక, లోవోల్టేజ్ తో మోటార్లు, ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయి, అధికారుల చుట్టూ తిరిగితే వ్యవసాయం ఎప్పుడూ చేస్తారు అని,కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఎరువుల కొరత ఉండేది కాదుకేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. అసలు కొరత ఎందుకు వస్తున్నది..? దీనికి పరిష్కారం ఏమిటి? వంటి అంశాలపై లోతైన పరిశీలన చేశారు. ఏప్రిల్, మేలోనే కేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి.. డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు. యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి.. ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను 3 లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసింది. దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి.అని పంటనిల్వ చేయడానికి తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారు కెసిఆర్ పాలనలో రైతు నాటి వేసినా నుండి పంట కోతల వరకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వ్యవసాయం పండుగ లా సాగింది తెలిపారు.600 రోజుల రేవంత్‌రెడ్డి పాలనలో 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం అంత్యంత బాధాకరం, రైతు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫ్యలాలే కారణం..!కాంగ్రెస్ ప్రభుత్వం రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి నేటి వరకు కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నది రేవంత్ సర్కార్అందరికీ రుణమాఫీ అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాల్లో జరుపుకున్నారని గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో 11విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు వేశాం అన్నారు ఈ మధ్యలో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ మాట్లాడుతూ.. 9 వేల కోట్లు ఒకేసారి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, ప్రెస్ మీట్ లో పదేపదే చెప్పడం జరిగింది, కేసీఆర్ రైతులకు ఇచ్చిన రైతు బంధు లెక్క చెబితే మీరు ఇచ్చింది ఎంతం అనిమంత్రి లెక్కలు తెలుసుకోకుండా ప్రజల ముందు ఏది బడితే అది మాట్లాడితేఅభాసుపాలవుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీటిసి గంట రాములు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ జక్కుల శ్రీకాంత్, గోపుబలయ్య యాదవ్ నారాయణదాసు మారుతీ, జిట్టవేన ప్రశాంత్ కుమార్, బొడ్డుపలి శ్రీను, నిమ్మరాజుల సాగర్ హర్షన పెల్లి, శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు రమణ మాచర్ల నరేష్, తాటికొండ శంకర్, అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, కనవేన శ్రీనివాస్ మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అనిల్ గౌడ్, నారాయణ, రాజ్ కుమార్ సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిది

**ఆవిర్భావ వేడుకలో మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భవ దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది.జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ లో నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ లో పని చేయడం కీలకం అని, స్థానిక ఎన్నికలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో, మార్కెట్ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మాజీ సర్పంచ్ శ్రీశైలం,మైనార్టీ సెల్ అధ్యక్షుడు హరిఫ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, రమేష్, ఉపాధ్యక్షులు భరత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సభవట్ రాజేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రేణురెడ్డి, డేవిడ్, శంకర్, ప్రకాష్ గౌడ్, నరేందర్, వెంకటేష్ ,సురేష్, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవం వేడుకలు..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 65వ జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవం సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ కూడలిలో కమాన్ పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిరెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరనతో పాటు కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ మరియు యువజన నాయకులు మరియు భారీ ఎత్తున యువజన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జి.ఎం జి.దేవేందర్ కి రాఖీ కట్టిన జి.ఎం కార్యాలయ మహిళ ఉద్యోగినులు.

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 9** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. జి.ఎం జి.దేవేందర్ కి రాకి కట్టిన,జీ.ఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు.

ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మహిళా ఉద్యోగులందరికి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పండగగా జరుపుకుంటారని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండగ అని.అమ్మలోని మొదటి అక్షరం అని.. నాన్నలోని రెండో అక్షరంన్న...ని కలిపి దేవుడి ఇచ్చిన బంధమే అన్న అని అమ్మలోని ఆప్యాయత, నాన్నలోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరమణి మణికట్టుకు కట్టే రక్ష అని అన్నారు. సోదరసోదరీమణులు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగే రాఖీ అని,సోదరీ జీవితానికి ఎప్పుడూ రక్షగా ఉంటాను అని మాట ఇచ్చే రక్షా బంధన్ ను..ఎప్పుడూ నీ రక్షణలో సోదరుడికి మాట రానీయక నడుస్తాను అని సోదరి మాట ఇచ్చే రోజు.. ఈ రక్షాబంధన్ అని అంతే కాకుండా కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పండగ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,సివిల్ ఎస్.ఇ రాము, ఏ.ఐ.టీ.యూ.సీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, జి.ఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ గీతిక,మరియు జి.ఎం కార్యాలయ మహిళ ఉద్యోగిని లు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 9** మందమర్రి టౌన్ పాత బస్టాండ్ లో..యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ 65వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి,వేడుకలు జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎలక్టెడ్) నోముల రాజేందర్ గౌడ్, మందమర్రి యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ (ఎలక్టెడ్ )మాయ తిరుపతి మాట్లాడుతూ...యూత్ కాంగ్రెస్ రాహుల్ గాంధీ ని,ప్రధానమంత్రి అయ్యేదాకా ముందుండి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.ఇదే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో..జరగబోయే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ లో.. యూత్ కాంగ్రెస్ అవకాశాలు కల్పించడమే కాకుండా అక్కడ నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ కృషి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో..సీనియర్ ఎలక్టెడ్ చెన్నూర్ అసెంబ్లీ (మాజీ )అధ్యక్షులు సట్ల సంతోష్ గౌడ్ సీనియర్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆకారం రమేష్ ను సన్మానించుకోవడం జరిగినది.రానున్న రోజుల్లో జరగబోయే ప్రతి ఎలక్షన్ లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకంగా ఉంటుందని తెలపడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో..పాల్గొన్న భుక్య రాజేష్ నాయక్ జనరల్ సెక్రటరీ జావిద్,చెప్పకుర్తి శశిధర్ రామసాని సురేందర్, చిలుముల మహేష్, ధనక్ సూరజ్ ధనక్ రాజేష్ జక్కుల తిరుపతి కెక్కర్ల శ్రావణ్ మొగిలినరేందర్ గెల్లుప్రవీణ్ వికాస్,గట్టు అంకుష్,శ్రీను, మల్లేష్,సునీల్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణనాధుడికి విశ్వశఆంతి

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో ఏటా అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఉత్సవాలకు కేంద్ర బిందువైన ఖైరతాబాద్ గణపతి మరోసారి భక్తులను దీవించడానికి సిద్ధమవుతున్నాడు. ఈఏడాది ఇక్కడ 71వ సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని 69 అడుగుల భారీ విగ్రహం దర్శనం ఇవ్వనున్నారు.ఈ ఏడాది విగ్రహానికి 'విశ్వశాంతి' అని పేరు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహం తయారీ పనులు జూన్ 6న సర్వ ఏకాదశి సందర్భంగా మొదలయ్యాయి. ఆగస్టు 25 నాటికి పనులు పూర్తవుతాయని కమిటీ అంచనా వేస్తోంది. ఇప్పటివరకు 50%కి పైగా పనులు పూర్తయ్యాయని హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ తెలిపారు.ఈసారి ఖైరతాబాద్ గణపతి విగ్రహం పూర్తిగా మట్టితో తయారవుతోంది. గత కొన్ని సంవత్సరాల మాదిరిగానే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (ఖూఖ)ను పూర్తిగా పక్కన పెట్టారు. గుజరాత్ నుంచి తెప్పించిన మట్టి, జనపనార పొడి, గడ్డి, ఇసుక వంటి పర్యావరణహిత ముడిసరుకులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. అలాగే, విగ్రహానికి రంగులద్దడానికి నీటిలో కరిగిపోయే ప్రత్యేక పెయింట్‌ను వాడుతున్నారు.

## ఖనిలో 65వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యువత రాజకీయాల్లోకి రావాలి**
**కాల్వ లింగస్వామి**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ 65వ వార్షికోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఖని రీగల్ షుమార్ట్ సెంటర్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి పాల్గొని, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామితో పాటు మాజీ కార్పొరేటర్ ముస్తఫా మాట్లాడుతూ...రాజకీయాల్లో సమాజంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు.. సమాజం పట్ల బాధ్యతతో ప్రతి ఒక యువత దేశ అభివృద్ధికి పాటు పడాలని, ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఉన్నత స్థానం పదవుల్లో ఉన్న వాళ్ళంతా కూడా యువజన కాంగ్రెస్ లో చురుకుగా పనిచేసే ఆ స్థాయికి ఎదిగారని,దేశ భద్రత యువత పైన ఉన్నది కాబట్టే కాంగ్రెస్ పార్టీ యువతకి ప్రాముఖ్యత ఇస్తుందని అన్నారు.. రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘం నాయకులు, పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్,బెంద్రం రాజిరెడ్డి దూళికట్ట సతీష్, కుడిదుల శివ బాబుమియా, కళ్యాణి సింహాచలం, దాసరి విజయ్ నజీముద్దీన్ శ్రీనివాస్ శ్రీనివాస్ దశరథం సది భాస్కర్ శంకర్ శాంత, కిరణ్, శ్రీనివాస్,మల్లేష్, హరీష్, శివాజీ, రోహిత్ లతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణాకు స్ఫూర్తి కొమురంభీం

**– ఆదర్శంగా నిలిచేది ఆదివాసీ జాతినే**
**– కొమురంభీం వారసులుగా ముందుకెళ్లాలే**
**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**అగ్నిధార న్యూస్ మంథని :** నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ జాతినేనని, ఇందుకు పలిమెల మండలవాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా మల్హార్ మండలం కొయ్యూర్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలిలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకుసాగలేదన్నారు. కొమురంభీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. మల్హార్ మండలం చూస్తే ఇక్కడ ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కానీ ఇక్కడ మనం కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్థంతి, జయంతిలతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. కొమురంబీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్ఫూర్తిని చాటాలన్నారు. అయితే చదువస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు.మల్హార్ మండలం కొయ్యూర్‌లో కొమురంభీం విగ్రహవిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన ధైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, అలాంటివాళ్లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





## 50' క్రాస్ చేసిన మహేశ్.. భార్య క్యూట్ విషెస్

తెలుగు హీరో మహేశ్ బాబు.. 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ సెలబ్రిటీలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. మరోవైపు మహేశ్ భార్య నమ్రత కూడా క్యూట్ అండ్ లవ్లీ విషెస్ చెప్పింది. తనకు బలం, సర్వస్వం నువ్వే అని చెబుతూ ఫ్యామిలీ ఫొటోని పంచుకుంది. ఈ పోస్ట్‌కి మహేశ్ ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. దాదాపు 25 ఏళ్లుగా సినిమాలు చేస్తున్న మహేశ్ బాబు.. తన నటనతో పాటు వ్యక్తిగతంగానూ ఎంతోమంది అభిమానుల్ని సంపాదించుకున్నారు. ఈ క్రమంలో చాలామంది పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. అలానే థియేటర్లలో రీ రిలీజ్ అయిన 'అతడు' చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మిగతా వాళ్లు విషెస్ చెప్పడం సంగతి చెప్పడం కంటే మహేశ్‌కి భార్య నమ్రత తన విషెస్ చెప్పడం ప్రత్యేకంగా నిలిచింది. 'నా జీవితాన్ని ఓ అందమైన కలలా మార్చిన మనిషికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నా లవ్, నా బలం, నా సర్వస్వం. ఎప్పటికీ నిన్నే ప్రేమిస్తుంటా మహేశ్' అని నమ్రత తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరోవైపు మహేశ్ పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి మూవీ నుంచి చిన్న అప్‌డేట్ కూడా వచ్చింది. నవంబర్‌లోనే సినిమా నుంచి కీలక అప్‌డేట్ ఇస్తామని, అప్పటివరకు వెయిటింగ్ తప్పదు అని ఓ పోస్టర్ రిలీజ్ చేశారు

## సెట్‌లో కోచ్ సూచనలతోనే.. సన్నిహిత సన్నివేశాల షూట్‌పై తమన్నా కామెంట్స్ వైరల్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఉత్తరాది భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా బాటియా. రెండు దశాబ్దాల కెరీర్‌లో తను ఏ సినిమాకు సైన్ చేసినా నో కిస్ నిబంధన ఉండటం చాలా మందికి తెలియని విషయం తెలిసిందే. సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఏ సినిమాలో కోసం లిప్ లాక్ సీన్లలో నటించలేదు. లస్ట్ స్టోరీస్ సినిమాతో ఆ రూల్‌ను పక్కన పెట్టేసింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ బోల్డ్ సన్నివేశాల్లో కనిపిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. అయితే సన్నిహిత సన్నివేశాల్లో నటించే విషయంపై తొలిసారి తన స్పందనను తెలియజేసింది మిల్కీ బ్యూటీ. ఓ నటిగా బలమైన కంటెంట్ ఉన్న సినిమాల్లో తప్పనిసరి అయిన బోల్డ్ సీన్లు, సన్నిహిత సన్నివేశాల్లో నటించే అంశంలో తనకు తాను పరిమితులు విధించుకున్నట్టు చెప్పింది తమన్నా. బోల్డ్ సన్నివేశాలు పూర్తిగా ఫేక్. ప్రతీ సన్నిహిత సన్నివేశాన్ని సెట్‌లో కోచ్ పర్యవేక్షణలో చిత్రీకరణ చేస్తారు. అలాంటి సీన్లలో నటించేటప్పుడు మేల్ కోస్టార్లకు కొన్ని ప్రాంతాల్లో టచ్ చేయొద్దని కోచ్ ప్రత్యేక సూచనలు ఇస్తారని చెప్పుకొచ్చింది. అంతేకాదు అలాంటి సన్నివేశాలు సెట్‌లో అందరూ ఉండగానే సరైన సూచనలతో చాలా జాగ్రత్తగా షూట్ చేస్తారు. ప్రతీ కదలికను డ్యాన్స్ స్టెప్పులను కొరియోగ్రఫీ చేసినట్టుగా షూట్ చేస్తారంటూ చెప్పుకొచ్చింది. తమన్నా చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది ఓదెల 2 సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన ఈ భామ ప్రస్తుతం 4 హిందీ సినిమాలను లైన్‌లో పెట్టింది.






## సినిమాల్లోకి వడ్డే నవీన్ రీ ఎంట్రీ.. 'త్రిమూర్తులు' ఫస్ట్ లుక్ విడుదల

ప్రముఖ తెలుగు నటుడు వడ్డే నవీన్ చాలా రోజుల తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'టాన్స్‌ఫర్ త్రిమూర్తులు' ఈ సినిమాకు కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తుండగా వడ్డే క్రియేషన్స్ బ్యానర్‌పై వడ్డే నవీనే ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వడ్డే నవీన్‌తో పాటు వరలక్ష్మి శరత్ కుమార్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నేడు రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ చిత్రంలో వడ్డే నవీన్ కానిస్టేబుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం.

## 10 క్లాస్ ఫెయిల్ .. కట్ చేస్తే ఇండస్ట్రీలో తోప్.. రూ.200కోట్లకు మహారాణి ఈ భామ

చాలా మంది ముద్దుగుమ్మలు చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చి సక్సెస్ అయ్యారు. అలాగే కొంతమంది ముద్దగుమ్మలు పెద్దగా చదువుకోకపోయినా సెలబ్రేటీలుగా మారి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలంటి వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ ముద్దుగుమ్మ 10%ష్ట్ర% క్లాస్ కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ. 25 కోట్లు.. ఆస్తులు రూ. 200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు, వెంకటేష్, బాలకృష్ణ లాంటి లెజెండ్ యాక్టర్స్ సరసన నటించి మెప్పించింది ఆమె. కానీ ఆమె టాలీవుడ్ భామ కాదు. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న ఆ అమ్మడు.. తెలుగులో రెండే రెండు సినిమాలు చేసింది. ఆమె మరెవరో కాదు కత్రినా కైఫ్. ఈ భామ తెలుగులో వెంకటేష్ తో మల్లీశ్వరి సినిమా చేసింది. అలాగే బాలయ్యబాబుతో అల్లరి పిడుగు సినిమా చేసింది. బాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా దూసుకుపోతుంది ఈ అమ్మడు. కత్రినా కైఫ్ పదవతరగతి కూడా పాస్ కాలేదు.. కానీ ఈ బ్యూటీ ఒకొక్క సినిమాకు రూ. 25 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. బాలీవుడ్ లో స్టార్ హీరోలందరి సరసన నటించింది. అలాగే ఈ అమ్మడి ఆస్తి దాదాపు రూ. 200కోట్లకు పైనే.. ఈ చిన్నది బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ ను పెళ్లాడింది. పెళ్లి తర్వాత ఈ చిన్నది సినిమాల స్పీడ్ తగ్గించింది. కత్రినా కైఫ్ ప్రస్తుతం ఎలాంటి చిత్రాల్లోనూ నటించడం లేదు. చివరిసారిగా ఆమె విజయ్ సేతుపతి సరసన 'మెర్రీ క్రిస్మస్' చిత్రంలో కనిపించింది. గతేడాది ఈ మూవీ రిలీజైంది. ప్రస్తుతం కత్రినా సినిమాల స్పీడ్ తగ్గించింది. అడపాదడపా సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com